www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -2 ఆదివారం 30 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం



☛ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు ☛భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు ☛అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, :**

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైద రాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడు తున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన**మిగతాది** 2లో...

## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...



- జీతాలు ఇవ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
- ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
- భవిష్యత్‌లో మళ్లీ అప్పులు పుట్టని పరిస్థితి
- ఏకకాలంలో ఎన్నికలు దేశానికి శ్రేయస్కరం
- ఇందిరాగాంధీ ప్రభుత్వాలను కూల్చడంతోనే అడపాదడపా ఎన్నికలు
- విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, :** ఫ్రీ పథ కాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టు కుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థి తికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనే వి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తిం చాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తుల ను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని**మిగతా** 2లో...

## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

- సిఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ
- నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి




## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

●ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



**మార్చి 29 ప్రజావినికిడి, :** ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనిం గ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణ యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు**మిగతాది** 2లో...

## తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు



**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలందరికీ మేలు జరుగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం **మిగతాది** 2లో...

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

- ☛దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- ☛సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- ☛నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- ☛పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**/సూర్యాపేటమార్చి 29 ప్రజావినికిడి, :** సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల **మిగతాది** 2లో...



## బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

**హైదరాబాద్,మార్చి 29:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు **మిగతాది** 2లో...

## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు



**మార్చి 29 ప్రజావినికిడి, :** మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.




ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ఎల్బీసీలో గాలింపు చర్యలు

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

☛నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు

☛మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత



**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, ::** బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామా రెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమా వేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై**మిగతా** 2లో...

## హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)


రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసులుబాటు

**- 31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు**

**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, :** తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎల్ఆర్ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. ఈ నెల30, 31 ఉగాది, రంజాన్ సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది. దీంతో 31న రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీలో గాలింపు చర్యలు



**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, :**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషిచేస్తున్నాయి. ప్రమాదం జరిగి 36 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ ఇద్దరు ఇంజనీర్ల మృతదేహాలు మాత్రమే లభించాయి. మిగిలిన ఆరుగురి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం ఉదయం సైతం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్ క్యాడవార్ డాగ్స్ వంటి రిస్క్యూ టీంలు సహాయ చర్యలు చేపట్టేందుకు సొరంగంలోకి వెళ్లాయి. ఇంత శ్రమిస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్న ఆవేదనతో అధికారులు, రెస్క్యూ బృందాలు, కార్మికులు ఉన్నారు. సొరంగంలోకి ఉబికి వస్తున్న నీటి ఊటను నిలువరిస్తే తప్ప సహాయక చర్యలు ముందుకు సాగవనేది రెస్క్యూ బృందాలు చర్చించుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక అధికారి శివశంకర్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ సలహాలు సూచనలు చేస్తూ అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తేలేకపోతున్నారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారికేడింగ్ చేశారు. టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నా మృతదేహాలు బయటకు తీయలేకపోతున్నామనే నిరాశ రెస్క్యూ బృందాలో నెలకొంటుంది. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. శనివారం ఆ పనులు పూర్తయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, :** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఐన్యూస్ ఎండీ శ్రవణ్‌కుమార్ మొన్నటి వరకు విదేశాల్లో ఉండి విచారణకు హాజరు కాలేదు. ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవగా కోర్టు మంజూరు చేసింది. ఈక్రమంలో దేశానికి వచ్చిన ఆయనను పోలీసులు విచారించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. 2 గంటలుగా శ్రవణ్ రావును విచారించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో శ్రవణ్ రావుకు ఉన్న సంబంధాలపై ఆరా తీసింది. ఎన్నికల సమయంలో కొందరు కీలక రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేయాలనే ఆదేశాలు ఎవరి ద్వారా వచ్చేవి అని శ్రవణ్‌ను పోలీసులు ప్రశ్నించినట్టుగా తెలిసింది.

దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు స్వాధీనం వెనుక అప్పటి టాస్క్‌ఫోర్స్‌ను మీరు అప్రమత్తం చేశారా.. విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక

## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెల ంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజ లకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచిం చాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూ డదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తి బి.శివశంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతు.. ఒక రాష్ట్రం అడ్డు అదుపు లేకుండా అప్పు తెస్తే తరువాత ప్రభుత్వాలు ఏమైపో వాలి.. అధికారంలోకి రాకముందు, వాగ్దానాల సమయంలో తెలీదు.. అధికారంలోకి వచ్చాక మొదటి తారీఖు జీతాలు ఇవ్వ డానికి కుదరదు.. ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు ఉండాలి.. చదు వు, వైద్యం మాత్రమే ఉచితం కావాలి.. అనవసరపు ఉచితాలు ఇస్తూ పోతే విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వలేం చేపను పట్టుకోవడ నేర్పించు.. తెచ్చి నోట్లో పెట్టొద్దని వెంకయ్య నాయుడు సూచిం చారు. రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొం టున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయా లు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశ ంపై అర్ధవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరే కించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అన్నారు. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.. ఆ తరువాత 1967 వరకూ ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి.. అప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు కాదంటున్నారో వారే చెప్పాలని అన్నారు. ఏకకాలం ఎన్నికలు కొత్త ఏమీ కాదు.. ఈ ఎన్నికలు ఒకేసారి జరిగితే కేంద్రానికి లాభం ఉంటుందనే దానిలో పస ఎంతుందో వాళ్ళే చెప్పాలి.. స్థానిక పరిపాలన, జాతీయ పరిపాలన ఎవరు చేయగలరో అందరూ గమనిస్తున్నారు.. జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రాంతీయ పార్టీలకు ఉపయోగం లేదనే వాదనలో పస లేదని కూడా అన్నారు.. ఒకేసారి ఎన్నికలు జరిగినపుడు అత్యధిక ఓటు శాతం నమోదైంది.. ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంతో ఎన్నికల సమయాలలో మార్పులొచ్చాయని గుర్తు చేశారు. 1982 లో ఎన్టీఅర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు.. రామారావు లాంటి గట్టి నాయకుడు ఉండటంతో 1982లో టిడిపి గెలిచిందన్నారు. మాజీ న్యాయమూర్తి శివశంకరరావు మాట్లాడుతూ.. ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు వస్తే పెద్ద ఇబ్బంది లేదు.. పదే పదే మధ్యలో ఎన్నికలు వస్తే.. ఎన్నికల కోడ్ ద్వారా చాలా పనులు ఆగిపోతాయి.. చాలామంది సెక్యులర్ భావాలంటూ సమాంతర ఎన్నికలు వద్దం టారు.. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరగడం సహజమే.. సమా ంతర ఎన్నికల వలన ఆర్థికంగా ఇబ్బందులు ఉండవు.. అడపా దడపా ఎన్నికలు జరిగితే ఎన్నికల కోడ్ పేరిట ఇబ్బందులు వస్తా యి.. సమాంతర ఎన్నికలను అందరూ స్వాగతించాలని అన్నారు.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

- **సీఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ**
- **నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి**

**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, :** తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి

## తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు ఉగాది గొప్ప పర్వదిమనన్నారు. సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను కేసీఆర్ ప్రార్థించారు. రైతులు తమ వ్యవసాయ పనులను ఉగాది నుంచి కొత్తగా ప్రారంభిస్తారని.. వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుం దని చెప్పారు.ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభి మానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ.. ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని.. అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలన్నారు. రైతన్నల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రరభుత్వాలు కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉగాది పచ్చడిలాగే జీవితంలో షడ్రుచులను ఆస్వాదించాలన్నారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని బీఆర్ఎస్ అధినేత ఆకాంక్షించారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు.అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేక పోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకో లేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

(మొదటి పేజీ తరువాయి)

బీసీలకు 42శాంత రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని.. అది తప్పుడు ప్రచారమని అసెంబ్లీలో బీసీ రిజర్వషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం..తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.

## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

– లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గదల వంటి ప్రతికూల ప్రభావాలు ఎదుర్కోవాల్సిఉంటు–ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే –టె–ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండి పడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు.

## అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు

**హైదరాబాద్,మార్చి 29 ప్రజావినికిడి, :** మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణియంచారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు- ఎన్‌వీఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకే ఈ సమయ వేళలు అమలులో ఉండనున్నాయి. అంతేకాక ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ మార్చి 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 20 ట్రిప్పుల డబ్బులతో 30 ట్రిప్పులు వెళ్లే ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 30 మార్చి 2025

# అక్కడి సమస్యలను పరిష్కరిస్తా

## వీరన్నగుట్ట సందర్శించి న ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
శనివారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట నందు పర్యటించారు.దానిలో భాగంగా అట్టి కాలనీ ఉత్తర భాగంలో బస్తి దవాఖాన ప్రక్కన పది కాలనీవాసులకు దాదాపు 150 ఇండ్లవాసులకు సరిఅయిన డ్రైనేజీ ఔట్ లేట్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పక్కన ఉన్న ప్రైవేట్ స్థలం నుంచి డ్రైనేజీ వ్యవస్థ తీసుకుపోవాల్సిన నేపథ్యంలో అట్టి స్థల యజమాని ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ.ముఠా గోపాల్ దగ్గర సన్నిహితులు కావడంతో వారిని శనివారం రోజు ఉదయం అట్టి ప్రదేశానికి స్థల యజమాని రాజేందర్ తమ్ముడు జితేందర్ ని పిలిపించి ప్రజల డ్రైన్స్ సమస్యలు వారికి వివరించారు.అందుకు స్పందించిన వారు సుధీర్ రెడ్డి కోరిక మేరకు కొంతమేర స్థలం ఇవ్వడానికి అంగీకరించారు.దాదాపు 560 ఫీట్ల పొడుగు రెండు ఫీట్ల డయా లైన్ వేయడం జరుగుతుంది అని తెలిపారు.పెద్ద డ్రైన్స్ సమస్యకు పరిష్కారం లభించింది అని తెలిపారు.కాలనీవాసులు స్థల యజమానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇట్టి స్థలం ఇచ్చిన వారికి సుధీర్ రెడ్డి తరుపున ధన్యవాదాలు తెలిపారు.అనంతరం
అలాగే స్వాతి రెసిడెన్సీ దగ్గర ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా గతంలో అబ్దుల్లాపూర్ మెట్ ఏం.ఆర్.ఓ.అలాగే అబ్దుల్లాపూర్ మెట్ సర్వేయర్ అలాగే హయత్ నగర్ ఏం.ఆర్.ఓ అదేవిధంగా సర్వేయర్ గార్ల దగ్గరకు మా భారస పార్టీ సీనియర్ నాయకులను ఇచ్చి వారిచే పలు దఫాలుగా ట్రంక్ లైన్ గురించి మాట్లాడించడం జరిగింది అని గుర్తు చేసి,వారికి ట్రంక్ లైన్ ఔట్ లేట్ కలపడం విషయంలో పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ప్రస్తుతం మళ్ళీ కొందరు అట్టి ఔట్ లెట్ విషయంలో అడ్డుపడడం జరుగుతున్న విషయం మా దృష్టికి వచ్చిన నేపథ్యంలో అట్టి ప్రదేశాల్లో అధికారులచే పర్యటించి చుట్టుపక్కల కాలనీలు(బాలాజీ నగర్,లక్ష్మీ భవాని కాలనీ,టీ నగర్,కె.వి.ఎన్.రెడ్డి కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీ,అంజలి రెసిడెన్సీ,స్వాతి రెసిడెన్సీ,లక్ష్మీ ప్రసన్న కాలనీ తదితర కాలనీలు) ట్రంక్ లైన్ పనుల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.కాలనీవాసులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని,పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు తనవంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు,జక్కిడి రఘువీర్ రెడ్డి,అనిల్ కుమార్,చంద్రారెడ్డి,నర్సింగ్,శ్రీనివాస్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,ఆకుల సత్యం,మహేందర్,నాగార్జున రెడ్డి,సురేష్ రెడ్డి,శ్రీకాంత్ ఇరిగేషన్ అధికారులు శుక్లాజ,సతీష్ పలువురు నాయకులు,చుట్టుపక్కల పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పిడుగుపాటు మృతులకు రూ.6 లక్షల చొప్పున నష్టపరిహారం..

## రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజావినికిడి,(హైదరాబాద్):
రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గత ఐదేళ్లలో పిడుగుపాటు, అగ్నిప్రమాదాల కారణంగా మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని విడుదల చేసింది. ఈమేరకు ఆయా జిల్లా కలెక్టర్లకు సమాచారం పంపించి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా విపత్తు నిర్వహణ విభాగం ఆదేశాలు జారీ చేసింది. పిడుగు పాటుతో మృతి చెందిన వారి ఒక్కో కుటుంబానికి ఆరు లక్షల రూపాయిల చొప్పున,అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఈ పరిహారం త్వరిత గతిన అందించాలని మంత్రి ఆదేశించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆరుగురికి, నాగర్ కర్నూల్ జిల్లాలోని ఆరుగురికి, కొమరం భీమ్ జిల్లాలో నలుగురికి, హనుమకొండ జిల్లాలో ముగ్గురికి, నారాయణపేట్, జోగులాంబ, మెహబూబాబాద్, మెదక్ జిల్లాలో ఇద్దరికి రాజన్న సిరిసిల్ల జిల్లా, జనగాం,యాదాద్రి, పెద్దపల్లి.వరంగల్, ఆదిలాబాద్, జగిత్యాల్,జయశంకర్ భూపాలపల్లి, ములుగు,నల్గొండ, కామారెడ్డి,నిర్మల్ , సూర్యాపేట జిల్లాలలో ఒక్కోక్కరికి ఈ నష్టపరిహారం మంజూరైంది. అదేవిధంగా హైదరాబాద్ లోని రెడ్ హిల్స్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో అశువులు బాసిన పదిమంది కుటుంబాలకు మనిషికి రూ.4 లక్షల చొప్పున 40 లక్షల రూపాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదేగాక హైదరాబాద్‌లోని రుబీహోటల్ అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన 8 మంది కుటుంబాలకు రూ.32 లక్షల రూపాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది.

# ఫరూఖ్ నగర్ తహసీల్దార్ కార్యాలయాని ఆకస్మిక తనిఖీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఫరూఖ్ నగర్ తహశీల్దార్ కార్యాలయనీ శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మార్వో ఆఫీస్ పలు సమస్యలు పరిష్కారానికై వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఎమ్మార్వో పార్థసారథికి సూచించారు.

# స్నేహభావం, ఐక్యతకు నిదర్శనం రంజాన్ ఇఫ్తార్ విందు..

## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్..

ఫరూఖ్ నగర్ జామియా మస్జీద్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న
బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి..
బీఆర్ఎస్ నాయకుడు పిల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు పట్ల సంతోషం..






ప్రజావినికిడి,(షాద్ నగర్):
స్నేహభావానికి,మన ఐక్యతకు నిదర్శనం రంజాన్ ఇఫ్తార్ విందు అని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. శనివారం ఫరూఖ్ నగర్ జామియా మస్జీద్ వద్ద బీఆర్ఎస్ నాయకుడు పిల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లింల అత్యంత పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేసుకోవడం ఇస్లాం సంప్రదాయమని, ఉపవాస దీక్షలను విరమించి ఫలహారాలను స్వీకరించే పవిత్ర సమయాన్ని ఇఫ్తార్ గా భావిస్తారని అన్నారు. స్నేహితులు,కుటుంబ సభ్యులు,సమాజ సభ్యులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం మన ఐక్యతకు నిదర్శనమని, తెలంగాణ ప్రాంతంలో కులమతాలకు అతీతంగాపండుగలను జరుపుకునే సంప్రదాయం ఉందని అభిప్రాయపడ్డారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి తమ భక్తిని,చిత్తశుద్ధిని చాటిన ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.మజీద్ వద్ద ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం పట్ల పిల్లి శేఖర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, సీనియర్ నాయకులు ఆకుల శ్రీశైలం,మాజీ కౌన్సిలర్లు,నాయకులు కార్యకర్తలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జేపీ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్): శనివారం రోజు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలం జేపీ దర్గాలో రంజాన్ మాసం పురస్కరించుకుని దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి..

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ..

**శ్రీ సీతారామ కళ్యాణానికి 10,100 రూపాయల విరాళం అందజేసిన కె. యాదయ్య గౌడ్..**

**గడ్డమీది రమేష్ ముదిరాజ్ 5100, వీర్లపల్లి కృష్ణయ్య 5001, పరంధాములు చారి 5000 విరాళం అందజేత..**

**- ఉగాది సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి రావు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం..**

**దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణ మార్మోగింది. అమావాస్య సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో హోమం,గోపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రఘుపతిరావు మాట్లాడుతూ, ఆదివారం నాడు ఉగాది సందర్భంగా పండగ విశిష్టతను తెలియజేశారు. అదేవిధంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు దేవాలయా ఆవరణలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీరామనవమి వేడుకలకు దాతలు, భక్తులు సహకరించాలని కోరారు.వచ్చే నెల 6న నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణానికి తమ వంతుగా ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన సంజీవ బోర్వెల్స్ యజమాని కే యాదయ్య గౌడ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 10,100 విరాళం అందజేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన గడ్డమీద రమేష్ ముదిరాజ్ 5,100, పట్టణానికి చెందిన వీర్లపల్లి కృష్ణయ్య 5001,రాయికల్ గ్రామానికి చెందిన పరంధాములు చారి 5000,చిన్న తుప్పర గ్రామానికి చెందిన లింగమయ్య గౌడ్ 2,116, రాయికల్ గ్రామానికి చెందిన నక్కల యాదయ్య గౌడ్ 2000 తో పాటు పలువురు భక్తులు విరాళాలు అందజేశారు.ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, వెంకటేష్,రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, లింగమయ్య,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మార్చ్ 30
తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి శ్రేణులు మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు బొడ్డు నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బేతి సుభాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొడ్డు నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది అన్నారు.మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలలో చైతన్యవంతం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు ఎంతోమంది రాజకీయ చైతన్యంతో ప్రజాప్రతినిధులుగా ఎమ్మెల్యే ఎంపీలుగా కలిసి పని చేసే అవకాశం తెలుగుదేశం ద్వారా లభించిందన్నారు.
రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోసరూర్ నగర్ డివిజన్ నాయకులు లోకేష్ కల్పన,ఆర్కే పురం డివిజన్ నాయకులు వెంకటేష్ గౌడ్,వినయ్ కుమార్ నగేష్ గౌడ్,మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్,మహేష్, శ్రీధర్ రెడ్డి,వెంకటేష్,సాయి గౌడ్,నాగరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉగాది శుభాకాంక్షలు.**

ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జున రాము తన చిత్రకళ ద్వారా రంగుల చిత్రాన్ని చిత్రించి అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.



# పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి

**చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి.. మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి..**

ప్రజావినికిడి, (మహేశ్వరం):మార్చి 29,
మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజల పై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గురు వారం నుండి శనివారం వరకు మూడు రోజులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష చేయడము జరిగింది. ఈ రిలే నిరాహార దీక్ష మూడవ రోజు కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, ఆల్ ఇండియా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి . రావడం జరిగింది. పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ స్కీం కింద మున్సిపల్ కార్పొరేషన్ లకు నిధులు ఇస్తుందని ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఏమీ లేవని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తండ్రి కొడుకులు కలిసి ఉన్న ప్రభుత్వ భూములను దేవాలయ భూములను అమ్ముకొని దోచుక తినీ అప్పుల పాలు చేసి పోయారని ఇప్పుడున్న ప్రభుత్వమేమో 6 గ్యారంటీ ల పేరుతో 400 హామీలు ఇచ్చి ఇప్పుడేమో బడ్జెట్ లేదని చేతులెత్తేశాయని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి ఓటు వేసి నా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బాధపడుతున్నారని అన్నారు. మీర్పేట్ లో పెంచిన టాక్సీలను తగ్గించాలని తగ్గించని యెడల ముఖ్యమంత్రి కి నేను ఉత్తరం రాస్తానని టాక్సు తగ్గించేంతవరకు మీకు అండగా ఉంటానని తెలియజేశారు. తల్లోజు ఆచారి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వస్తే బంగారు తెలంగాణ వస్తుందని అప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి 10 సంవత్సరాలు పరిపాలన మార్చుకుని తెలంగాణ ఆస్తులను అమ్ముకొని పేరు బిఆర్ఎస్ గా మార్చుకొని ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారని ఇప్పుడున్న ప్రభుత్వం తెలంగాణ ఆస్తిని ఢిల్లీకి సోనియా గాంధీకి కప్పం కట్టడానికే సరిపోతుందని ఢిల్లీకి కప్పం కట్టకుంటే ఇక్కడ గల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీటు ఎప్పుడు పోతుందో అని అతనికి



భయం చుట్టుకుందని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఎటు తోచని స్థితిలో ప్రభుత్వ ఉందని అన్నారు. బిజెపి జెండా బీద ప్రజల అండ అందరి గుండెల్లో నిండా నరేంద్ర మోడీ ఎజెండా అని మీర్పేట్ లో ప్రభుత్వ పనితీరు అధికారుల పనితీరును ఎండగడుతూ మీర్పేట్ బిజెపి చేస్తున్న ఈ పోరాటానికి నా పూర్తి మద్దతు ఉంటుందని వీరేందర్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నాం హామీలను నెరవేర్చలేదని అసెంబ్లీలో అధికార పార్టీ గత ప్రభుత్వ అప్పులు మీరు చేశారంటే మీరు చేశారని నువ్వా నేనా అనే మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవచేశారు. మీర్పేట్ లో పెంచిన ఇంటి టాక్స్ లను వెంబడి తగ్గించాలని అధికారులను హెచ్చరించారు. మీర్పేట్ బిజెపి అధ్యక్షులకు మాజీ ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి రిలే నిరాహారదీక్ష చేస్తున్న అధ్యక్షులకు మీర్పేట్ బిజెపి మాజీ ప్రజాప్రతినిధులకు నాయకులకు నిమ్మ రసం ఇచ్చి దీక్ష నీ విరమింప చేయడం జరిగింది. అధ్యక్షులు బిక్షపతి చారి మాట్లాడుతూ మూడు రోజులు శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేయడం జరిగిందని అయినా అధికారులు స్పందించకపోవడం బాధాకర విషయం అని అన్నారు. ఒక వారం రోజులు ఈ ప్రభుత్వానికి ఇక్కడున్న అధికారులకు సమయమిస్తున్నామని వారం రోజులలో ఇంటి టాక్సను తగ్గించకపోతే మున్సిపల్ ఆఫీస్ గానీ కలెక్టర్ ఆఫీస్ ఏ గాని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మా రాష్ట్ర జిల్లా నాయకులతో చర్చించి తదుపరి కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేయడం జరిగింది. అధ్యక్షుడు ముఖేష్ ముదిరాజ్ మాట్లాడుతూ,ఈ మూడు రోజుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియచేయడానికి వచ్చిన చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కి, మహేశ్వరం నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ కి,మాజీ జిల్లా



అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి కి బిజెపి రాష్ట్ర అధికార తుళ్ల వీరేందర్ గౌడ్ కి, రాణి రుద్రమ కు, గంగాపురం వెంకట్ రెడ్డి కి,రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి కిసాన్ మోర్చ జాతీయ నాయకులు పాపయ్య గౌడ్ కి. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి కి, మహేశ్వరం కన్వీనర్ దేవేందర్ రెడ్డి కి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రమల్లారెడ్డికి,జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి కి, ఇట్టి దీక్షకి సహకరించి. మాతోపాటు దీక్షలో కూర్చున్న మీర్ పెట్ బిజెపి మాజీ ప్రజా ప్రతినిధులకు సీనియర్ నాయకులకు అలాగే మహిళా సోదరీ సోదరీమణులందరికీ. మరియు మీర్పేట్ కాలనీ అసోసియేషన్ సభ్యులందరికీ ఇంతటి కార్యక్రమాన్ని ప్రతిరోజు ప్రజలకు వివరిస్తున్న ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ శిరసు వంచి నమస్కరిస్తూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ,జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ జనరల్ సెక్రెటరీ గాజుల మధు. మాజీ ప్రజా ప్రతినిధులు.ఏ బీమ్ రాజ్. కీసర హరినాథ్ రెడ్డి,కీసర కృష్ణారెడ్డి, గౌరీ శంకర్,జ్యోతి కిషోర్. లీల రవి నాయక్,ఇంద్రావతి రవి నాయక్. విజయలక్ష్మి రాజు,అరుణ ప్రభాకర్ రెడ్డి. మమతా ప్రవీణ్ రజిని లత శ్రీ,కాసోజు అర్పిత.హరిత రెడ్డి ఎడ్ల మల్లేష్ ముదిరాజ్. చేవ్వ శ్రవణ్ సీనియర్ నాయకులు స్థూల ప్రభాకర్ యాదగిరి యాదవ్ ధ్యాసాని తిరుపతిరెడ్డి శ్యాంసుందర్ శ్రీను నాయక్ గోలి శ్రీనివాస్ రెడ్డి కాశీరామ్ యాదవ్ జగన్ ముదిరాజ్ గోపీనాథ్ వేణుగోపాల్ రెడ్డి,విక్కీ సాగర్. జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి చింతల రాఘవేందర్. జిల్లా మజ్దూర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి వెంకట్ రెడ్డి రాజుఉత్తమ్ శ్రీధర్ ఆవుల సత్తయ్య సుధాకర్ నేత మల్లికార్జున్ కార్తీక్ సాగర్ మనీష్ ముదిరాజ్ ప్రదీప్ ప్రమోద్ బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు కార్యకర్తలు మీర్పేట్ కాలనీవాసులు తదితరులుపాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



ప్రజావినికిడి, (మంచిర్యాల):జన్నారం మార్చి 29: మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం న్యాక్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన యువతులకు, మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను మండల కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు స్వశక్తితో వృద్ధి చెందినప్పుడే కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతొందన్నారు. ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలు తరఫున ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ సంస్థ సభ్యులు, అధికారులు, ఎంపీడీవో ఉమర్ షరీఫ్,మండల అధ్యక్షుడు ముజఫర్ అలీఖాన్,పట్టణ అధ్యక్షుడు దుమల్ల రమేష్, ఏఎంసి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ పొనకల్ చైర్మన్ అల్లం రవి, సుభాష్ రెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి,ఇసాక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ట్రైనర్ స్పీకర్ గా ప్రశంస పత్రాన్ని అందుకున్న సి. దామోదర్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): ఈనెల మార్చి 22, 23 తేదీలలో హైదరాబాదులోని జరిగిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ ట్రైనర్ మరియు స్పీకర్ గా ప్రశంస పత్రాన్ని అందుకున్న సి దామోదర్. ఇంతకముందు హెల్త్ ఇన్సూరెన్సు చీఫ్ అడ్వయిసర్ గా పనిచేస్తూ ఇప్పుడు సమాజంలో మూఢనమ్మకాలు, డ్రగ్స్ వంటి మారకద్రవ్యాలు మరియు బాల్య వివాహాలపైన సమాజానికి అలాగే యువతకి ప్రత్యేకమై నటువంటి మోటివేషనల్ క్లాసెస్ ఇవ్వటం జరిగింది టైం సెట్టింగ్ అదేవిధంగా గోల్ సెట్టింగు మరెన్నో విషయాల పైన ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ నవభారత నిర్మాణానికి రాళ్లితే కూలీలగా మార్చే ప్రయత్నాన్ని కొనసాగిస్తున్న ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, మోటివేషన్ స్పీకర్ , నటుడు ప్రదీప్, ఇంపాక్ట్ వైస్ ప్రెసిడెంట్ మాధవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉగాది పండగ శుభాకాంక్షలు..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):,



తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మామిడి తోరణాలు, పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రేషన్ కార్డున్న ప్రతీ తెలంగాణ బిడ్డకు సన్న బియ్యం అందించే సంక్షేమ కార్యక్రమం, ఉగాది పండగ సందర్భంగా రేపు సూర్యాపేటలో ప్రారంభించుకోబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.లి ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ అమలు చేస్తూ.. పరిశ్రమల స్థాపన, ఉద్యోగ నియామకాలు, చక్కటి రహదారుల నిర్మాణంతో ప్రగతి దిశగా పరుగులుపెడుతున్న తెలంగాణ రాష్ట్రం.. ఈ నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి బాట పట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరుకున్నారు. జీవితం.. తీపి, కారం, ఉప్పు, పులుపు, వగరు, చేదు వంటి షడ్రుచుల సమ్మేళనమని సందేశాన్నిచ్చే ఉగాది పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## గ్రామ పాలన అధికారులుగా మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలను నియమిస్తూ ఉత్తర్వులు

**విధి విధానాలు, అర్హతలను ఖరారు చేస్తూ రెవెన్యూ శాఖ జీవో**

**మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలకు జీపీవోలుగా అవకాశం**

**డిగ్రీ అర్హత ఉన్న వారిని డైరెక్ట్ గా రిక్రూట్**



**మార్చి 29 ప్రజావినికిడి,** :గ్రామ పంచాయతీ పాలనాధికారులుగా మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలకు సంబంధించిన విధి విధానాలు, అర్హతలను ఖరారు చేస్తూ రెవెన్యూ శాఖ జీవో విడుదల చేసింది. మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలకు గ్రామ పంచాయతీ పాలనాధికారులుగా అవకాశం కల్పించనుంది. గ్రామ పంచాయతీ పాలనాధికారిగా నియమితులవ్వడానికి, అభ్యర్థులు ఇంటర్ తో పాటు ఐదేళ్ల పాటు వీఆర్వో లేదా వీఆర్ఏగా పని చేసి ఉండాలి. స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. మిగిలిన పోస్టులకు డిగ్రీ అర్హత ఉన్న వారిని డైరెక్ట్ గా రిక్రూట్ చేయనున్నారు.

## సిద్దిపేటలో దళితుడు నిర్మించిన మందిరాన్ని దళితునికే అప్పగించాలి..

ప్రజావినికిడి, (సిద్దిపెట్):



సిద్ధిపేటలోని అంబేద్కర్ నగర్ లో నివాసముంటున్న బత్తుల చంద్రం తన నానమ్మ బత్తుల బుచ్చమ్మ కొరిక మేరకు తమ యొక్క స్థిరాస్థిని ప్రభుత్వమిచ్చిన భూమిలో2016 సంవత్సర ప్రాంతంలో "హనుమాన్ మందిరాన్ని" నిర్మాణం చేశారు. ఇది తన యొక్క స్వంత ఖర్చుతో డబ్బులు పెట్టి నిర్మించాడు. ఇది రోజు రోజుకు భక్తులు పెరిగి జనం యొక్క మెప్పు పొందాడు బత్తుల చంద్రం. ఇది 5 గుంటల విస్టీర్ణంలో గుడినిర్మాణం జరిగింది. 2023 సంవత్సరంలో ఇతరులు భక్తుల రూపంలో తనునివాసముంటున్న ఏరియాలోని హౌసింగ్ బోర్డు చైతన్యపురికి కాలనీ వాసులగువారు మేము సైతం గుడికి సేవలందిస్తామని వచ్చారు. రాను రాను వారితీరు మారి బత్తుల చంద్రంను గుడికి దూరం పెట్టాలనే పన్నాగంతో 2025 14 ఫిబ్రవరి నాడు సాయంత్రం 5.30 ప్రాంతంలో నిమ్మ రాంచంద్రారెడ్డి %ఉ% పాగల నర్సింహారెడ్డి,సురేష్ మొదలగు వారు ఇష్టమొచ్చినట్లు తిట్టి తోసివేసినారని తనపైన అన్యాయంగాదాడి చేశారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ ఫైల్ చేయకుండా కాలయాపనచేస్తున్నారని బత్తుల చంద్రం అన్నారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమిషన్ వారు వచ్చి పరామర్శించినా,అన్ని లోకల్ మీడియాల్లో ప్రచారం జరిగినా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో తాను చేపట్టబొయే శాంతియుత న్యాయ పోరాటానికి మా పూర్తి మద్దతు ఉంటుందని రాష్ట్ర"ఆరె కటికఅభివృద్ధి సంఘం" రాష్ట్ర అధ్యక్షులు భూంపల్లి అశోక్ హామీనిచ్చారు.

## తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ షాద్ నగర్ తాలూకా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

ప్రజావినికిడి,(షాద్ నగర్):



తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ షాద్ నగర్ తాలూకా నూతన సంవత్సర క్యాలెండర్ ను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంగు రాఘవరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ గౌరవాధ్యక్షులు శ్రీరామ సత్యనారాయణ తాలూకా అధ్యక్షులు గౌరవరాజులు వెంకటేశ్వరరావు మరియు షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు వావిలాల సుజీవన్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత జిల్లా అధ్యక్షుల వారిని సన్మానించడం జరిగింది అనంతరం షాద్ నగర్ నియోజకవర్గం నూతన కమిటీ ఏర్పాటు చేశాక జరిగిన పలు కార్యక్రమాల వివరాలు జిల్లా అధ్యక్షుల వారికి వివరించడం జరిగింది ఈ కార్యక్రమాలన్నీ తెలుసుకున్న తర్వాత జిల్లా అధ్యక్షులవారు కమిటీ సభ్యులను ప్రశంసించడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాదు సుదర్శన్ రావు వేణుగోపాల్ రావు అడ్వకేట్ యాదగిరిరావు రాజగోపాల్ వేణుగోపాల్ నాగరాజు శివ వంశీకృష్ణ పూర్ణచందర్ ప్రమోద్ మనీ శ్రీకాంత్ రావు భరత్ సంజీవ్ కుమార్ లక్ష్మీ పద్మావతి ప్రధాన కార్యదర్శి వీణ రమాదేవి గీతా వాణి మంజుల మాధవి ఉమ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613




# మార్చి 31న పని చేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**మార్చి 29 ప్రజావినికిడి,** :రాష్ట్రంలో మార్చి 31వ తేదీన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. మార్చి 31న సెలవు దినంగా ప్రకటించినప్పటికీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేయాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది.ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇవ్వనుంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31వ తేదీ లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపింది.




అయితే, మార్చి 30, 31 సెలవు దినాలు కావడంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు వీలు కల్పించేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పని చేసేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రజల నుంచి కూడా విజ్ఞప్తులు వచ్చాయి.




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కొత్త మార్గదర్శకాలు

**మార్చి 29 ప్రజావినికిడి,** :%జిల్లా కలెక్టర్‌లకు పంపించిన ప్రభుత్వం

మన తెలంగాణ/హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నూతన మార్గదర్శకాలు విడుదల అయ్యాయి. అయితే తాజాగా, ఇందిరమ్మ పథకానికి సంబంధించి ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌లకు కొత్త గైడ్‌లైన్స్‌ను పంపించింది. అయితే, కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం నిర్మాణాలు జరగాలని ప్రభుత్వం సూచించింది. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్మాణాలు ఉండాలని లేదంటే బిల్లులు నిలిపివేస్తామని ప్రభుత్వం పేర్కొంది.

క్షేత్రస్థాయిలోని అధికారులకు కూడా ఈ కొత్త గైడ్‌లైన్స్‌కు పంపించాలని కలెక్టర్‌లను ప్రభుత్వం ఆదేశించింది. జనవరి 26వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం అయ్యింది. అదే రోజు నియోజకవర్గానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి మంజూరు పత్రాలు ఇచ్చారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా పలు ఇళ్ల నిర్మాణాలను ఇప్పటికే ముగ్గు పోసి ప్రారంభించగా మరికొద్ది రోజుల్లోనే అవి బేస్‌మెంట్ స్థాయిని పూర్తి చేసుకోబోతు న్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కొత్తగా విధి, విధానాలను ప్రభుత్వం విడుదల చేసింది.

%ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన తర్వాత బేస్మెంట్ పనులు ప్రారంభించే



ముందు స్థలం ఫొటో తీయాలి. -ఆ ఫొటోను ఇందిరమ్మ యాప్‌లో మొబైల్ ఫోన్ ద్వారా జియో కోఆర్డినేట్స్ నమోదు చేయాలి. %-% ఇంటి నిర్మాణ వైశాల్యం 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఉండాలి. %-% రెండు గదులు, ఒక వంటగది, బాత్‌రూం ఉండేలా ఇంటి నిర్మాణం చేపట్టాలి. %-% ప్రతి దశలోనూ ఫొటోలు తీసి మొబైల్ ద్వారా ఇందిరమ్మ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. %-% వాటి ఆధారంగానే లబ్ధిదారులకు చెల్లింపులు ఉంటాయి. %-% పాత ఇంటిని ఆనుకొని గానీ, ఇప్పటికే ఉన్న ఇంటికి అదనపు గదులుగా గానీ, కొంతవరకు కూల్చి వేసిన వాటికి గానీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మాణం చేయకూడదు. గతంలో నిర్మాణం ప్రారంభించి కొంతవరకు నిర్మించిన ఇళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ పథకం మంజూరు చేయొద్దు. %-% ఇళ్లను కలిపి కట్టుకోవడానికి అనుమతి లేదు. %-% ఒక ఫ్యామిలీలో ఉన్న కుటుంబ సభ్యులకు ఒక ఇల్లు మాత్రమే ఇవ్వాలి.

1,000 బేస్‌మెంట్ నిర్మాణాలకు

మొదటివిడత బిల్లులు

రాష్ట్రవ్యాప్తంగా జనవరి 26న మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 700 ఇళ్లు బేస్‌మెంట్ లెవల్ వరకు పూర్తయినట్లు గృహనిర్మాణల శాఖ అధికారులు పేర్కొన్నారు. మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయని, మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 1,000 ఇళ్ల నిర్మాణాలు బేస్‌మెంట్ లెవల్‌కు రాగానే మొదటి దశ బిల్లులు విడుదల చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

తొలి విడతలో స్థలం ఉన్నవారికి ప్రాధాన్యం

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హత కలిగిన వారినుంచి ప్రజాపాలన, గ్రామసభల ద్వారా దరఖాస్తులను స్వీకరించింది. జిల్లాల వారిగా అర్హుల జాబితాను సిద్ధం చేసిన ప్రభుత్వం తొలి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యతనిచ్చింది. ఇందులో భాగంగా తొలి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి. తొలి విడతలో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 72,045 మంది లబ్ధిదారులకు అధికారులు ఇళ్లను మంజూరు చేశారు.

# ఉగాది పచ్చడి పరమార్థం

# యువత తెలుసుకోవాలి

**- షడ్రుచుల సమ్మేళనమే జీవితం - ఉగాదికి తెలుగు లోగిళ్లు ముస్తాబుకు సిద్ధం**

**మార్చి 29 ప్రజావినికిడి, :**

**ఉగాది పండుగ పర్వదినం సంతోషాలను తీసుకొని రానే వస్తుంది. తెలుగు సంవత్సరాది ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులో నింపాలని తెలుగు ప్రజలు ఆశిస్తున్నారు.**

**ఈ పండుగ ప్రత్యేకత**

**ఉగాది పచ్చడి గురించి తప్పకుండా యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ పరమార్థాన్ని తెలుసుకుంటే జీవితం సాఫీగా ముందుకు సాగిపోతుంది.**

**తెలుగు సంవత్సరాదికి సరిగ్గా వారం సమయం ఉంది. రాబోయే విశ్వావసు ఏడాది కోసం తెలుగు లోగిళ్ళు సన్నద్ధమవుతున్నాయి. మార్చి 30వ తేదీన ఉగాది పండగను జరుపుకోనున్నారు. ఇక ఉగాది అనగానే అందరికీ మొదట గుర్తొకు వచ్చేది ఉగాది పచ్చడి**

అయితే ఈ పచ్చడిని అందరూ రుచి చూస్తారుగానీ ఎందుకు అన్నది మాత్రం చాలా మంది యువత కు తెలియదు.

యువతరం ఈ ఉగాది పచ్చడి వెనకున్న పరమార్థం తప్పక తెలుసుకోవాలని పండితులు చెబుతున్నారు. ఉగాది పచ్చడి అనేది జీవితంలోని అనుభవాలను సూచిస్తుందని అంటున్నారు. అందులో వేసే ఒక్కో రుచికి, జీవితంలోని ఒక్కో భావానికి ప్రతీక అని చెబుతున్నారు. అందుకే ఉగాది పచ్చడిలోని షడ్రుచుల (6 రుచులు) అర్థం తెలుసుకుంటే జీవిత పరమార్థం అర్థమైనట్టేనని అంటున్నారు. మంచి లక్ష్యంతో ముందుకు సాగుతారని అంటున్నారు.

## తీపి (బెల్లం)

ఉగాది పచ్చడిలో ముఖ్యంగా వినియోగించే పదార్థాల్లో మొదటిది బెల్లం. ఇది నోటికి తీపిని అందించడమే కాదు, జీవితంలోని తీపిని గురించి కూడా చెబుతుంది. జీవితంలో సంతోషం, విజయాలు ఉంటాయి. అవి దక్కినప్పుడు వాటిని ఆస్వాదిస్తూ కృతజ్ఞతతో ముందుకు సాగాలి. ఆనందకరమైన క్షణాలను ఇతరులతో పంచుకోవాలి.చేదు (వేప పువ్వు) :ఉగాది పచ్చడిలో కచ్చితంగా వాడాల్సింది వేపపువ్వు. ఇది జీవితంలో ఎదురయ్యే బాధలు, కష్టాలు, దు:ఖాలకు గుర్తు. మనిషి జీవితంలో కష్టాలు అత్యంత సహజం. తీపిలాంటి సంతోషకరమైన సందర్భాలతోపాటు



చేదులాంటి బాధలూ ఉంటాయని దీనర్థం. అందుకే ఎలాంటి బాధలు, కష్టాలు ఎదురైనా కుంగిపోకుండా ముందుకు సాగాలనే అంతరార్థం ఇందులో ఉంటుంది.

## పులుపు (చింతపండు) :

ఉగాది పచ్చడిలో పులుపు కోసం చింతపండును ఉపయోగిస్తారు. ఈ పులుపు రుచి కాసేపటి తర్వాత విసుగును కలిగిస్తుంది. జీవితంలో కూడా ఒడిదుడుకులు, కష్టనష్టాలు వచ్చినప్పుడు వాటిని భరించలేక అసహనానికి గురవుతుంటారు. సమస్యలపై విసుక్కుంటూ ఉంటారు. ఇలాంటప్పుడే సహనంతో, ఓర్పుతో భరిస్తూ నిరుత్సాహపడకుండా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఈ విషయాన్నే ఉగాది పచ్చడిలోని పులుపు సూచిస్తుందని పండితులు చెబుతున్నారు.

## కారం కోపానికి నిదర్శనం

ఉగాది పచ్చడిలో కారం కూడా వినియోగిస్తారు. ఇది కోపానికి నిదర్శనం. జీవితంలో మనం కోపగించుకోవడం, ఇతరుల కోపానికి గురికావడం సహజం. ఇలాంటి పరిస్థితుల్లో సంయమనం కోల్పోకూడదనేది ఇక్కడ అంతరార్థం. అంతేకాకుండా కఠినపరిస్థితులకు ఇది సంకేతం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచిస్తుంది. 5. ఉప్పు :ఇది ఉత్సాహానికి, ఆసక్తి నిదర్శనం. కూరలో ఎన్ని ఉన్నా ఉప్పులేకుంటే దాన్ని తినడానికి ఎవ్వరూ ఉత్సాహం, ఆసక్తి చూపించరు. ఇదే విధంగా జీవితంలోనూ కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా ముందుకు సాగిపోవాలనే అంతరార్థం ఉప్పులో ఉంటుందని చెబుతున్నారు. అందుకే ఉగాది పచ్చడిలో ఉప్పు వేస్తారట.

## వగరు (మామిడి)

దీన్ని సవాళ్లకు పర్యాయపదంగా వాడుతారు. జీవితంలో చాలా సార్లు సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాంటప్పుడు యుద్ధరంగం లాంటి జీవితంలో సమర శంఖం పూరించాలే తప్ప, పారిపోకూడదని ఈ రుచి తెలుపుతుందట. ఎలాంటి కఠిన సవాళ్లనైనా ఎదిరించి గెలుపు బాటలో సాగిపోవాలని ఇది సూచిస్తుంది.ఇలా ఈ ఆరు రుచుల అంతరార్థాన్ని అర్థం చేసుకుంటే ఎవ్వరైనా జీవితంలో ముందుకు సాగుతారని పండితులు చెబుతున్నారు.





# క్షమించండి.. కన్నప్ప వాయిదా తప్పడం లేదు

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమా మరోసారి వాయిదా పడింది. వీఎఫ్ఎక్స్ కారణంగా సినిమా రిలీజ్ ఆలస్యం అవుతోందని విష్ణు సోషల్ మీడియాలో వెల్లడించాడు. చెప్పిన సమయానికి రావడం లేదని, అందుకు మన్నించాలని కోరాడు. 'అత్యున్నత విలువలతో కన్నప్ప సినిమాను మీ ముందుకు తీసుకురావాలని మేము ఎంతగానో ప్రయత్నిస్తున్నాం. అయితే కొన్ని కీలక సన్నివేశాలకు ఇంకా వీఎఫ్ఎక్స్ చేయాల్సి ఉంది. దీనికి మరికొంత సమయం పడుతుంది. ఫలితంగా సినిమా రిలీజ్ కాస్త ఆలస్యం అవుతుంది. మీరందరూ పరిస్థితి అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము. శివ భక్తుడైన కన్నప్ప సినిమా చరిత్రను మీ ముందుకు తీసుకురావడానికి చిత్రయూనిట్ విశేషంగా కృషి చేస్తోంది. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ప్రకటిస్తాం అని ఓ నోట్ షేర్ చేశాడు. విషయానికి వస్తే.. మంచు విష్ణు శివ భక్తుడు కన్నప్పగా నటించాడు. అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతీదేవిగా యాక్ట్ చేశారు. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు, ప్రభాస్, శరత్ కుమార్, మోహన్ లాల్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్ బాబు నిర్మించారు. నిజానికి గతేడాది డిసెంబర్‌లో కన్నప్ప రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పుష్ప 2 ఆగమనంతో వెనకడుగు వేసి మార్చికి రిలీజ్ చేస్తామన్నారు. అనంతరం ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు అనుకున్న సమయానికి రాలేమంటూ మరోమారు వాయిదా వేశారు.



# పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి పూనకాలే..!

ఒకప్పుడు పవన్ కళ్యాణ్ కనీసం ఏడాదికి అయిన ఒక సినిమా రిలీజ్ చేస్తూ ఉండేవారు. కాని ఆయన రాజకీయాలలోకి వచ్చాక సినిమాల సంఖ్య తగ్గించారు. ఇక ఉపముఖ్యమంత్రి బాధ్యత దక్కించుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ సినిమాలు చేస్తారా లేదా అనే సందేహం కూడా అభిమానులలో కలుగుతుంది. అయితే ఇప్పుడు అభిమానులు అందరు కూడా ఓజీ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. సుజీత్ దర్శకత్వంలో తనకిష్టమైన సబ్జెక్ట్ ఓజీ కాగా, ఈ మూవీ 50 శాతం షూటింగ్ ఎన్నికలకి ముందే పూర్తి చేశారట. ఇక ఇప్పుడు పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి ఈ సినిమా కోసం కాల్షీట్స్ కేటాయించడం కష్టం అవుతుంది. హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత ఓజీకి కాల్షీట్లు కేటాయించి సెప్టెంబరులో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. మే-జూన్ నెలల్లో 25 రోజుల షెడ్యూల్‌తో షూటింగ్‌ని ముగించాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరోవైపు ఈ సినిమాని సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారట. ఈ విషయం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుండడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రియాంక మోహన్ నాయికగా నటిస్తోంది. ఇమ్రాన్ హష్మి విలన్. సుజీత్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఓజీ సినిమానే పవన్ కళ్యాణ్ చివరి సినిమానా లేదంటే ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం కూడా చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. సనాతన ధర్మంపై దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రచారం చేయాల్సిన బాధ్యతలు పవన్ కళ్యాణ్‌కి ఉండగా, రానున్న రోజులలో ఆయన మరింత బిజీ కానున్నారట.




# పెళ్లిపై త్రిష హింట్ ఇచ్చిందా

## ఆ పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు!

చెన్నై చంద్రం త్రిష ఇప్పటికి సింగిల్‌గానే ఉంది. ఆమె తోటి హీరోయిన్స్ అందరు పెళ్లి పీటలు ఎక్కుతుండగా, త్రిష మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. కాకపోతే అప్పుడప్పుడు మాత్రం తాను పెళ్లి చేసుకోబోతున్నట్టుగా హింట్ ఇస్తుంది. సినిమాలు తప్పితే ఇతర విషయాల గురించి పెద్దగా పట్టించుకోని త్రిష గురించి అప్పుడప్పుడు అనేక ప్రచారాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా ఆమె పెళ్లి విషయంలో తరచూ ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు అభిమానులకి అనేక అనుమానాలు కలిగిస్తూ ఉంటాయి. త్రిష తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ట్రెడిషినల్ ఫొటో షేర్ చేసింది. అందులో ఆమె ఆకుపచ్చ రంగు చీర ధరించి, శారీ కలర్ కు మ్యాచింగ్ గా మెడలో నెక్లెస్, చేతికి ఉంగరం ధరించి అచ్చం అతిలోక సుందరిలా కనిపించింది.ఇక ఆ ఫొటోకి ' ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుంది' అని క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది. త్రిష పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆమె నిజంగా పెళ్లి చేసుకుంటుందా, ఆమె తన అభిమానులకి ఏం చెప్పాలని అనుకుంటుంది. త్రిష పెళ్లికి సమయం ఆసన్నమైందా అని అభిమానులు రకరకాలుగా ముచ్చటించుకుంటున్నారు. ఇక తెలుగు, తమిళ్ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణించిన త్రిష టాలీవుడ్ లో త్రిష దాదాపు అందరు హీరోల సరసన నటించి మెప్పించింది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ లతోనే కాకుండా మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. మొన్నామధ్య పొన్నియన్ సెల్వన్ సినిమాలో నటించి మంచి హిట్ అందుకుంది. ఇప్పుడు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాతో టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇస్తుంది. ఈ సినిమా తర్వాత త్రిష మళ్లీ టాలీవుడ్‌లో బిజీ కానుందా అనే అభిప్రాయం అభిమానులలో కలుగుతుంది. 1999లో నటిగా కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష దాదాపు 15 సంవత్సరాలపాటు హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 70కిపైగా సినిమాల్లో నటించింది ఈ అందాల ముద్దుగుమ్మ. 26 సంవత్సరాలుగా తన కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్న త్రిష చేస్తున్న పలు సినిమాలు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పుడు త్రిష వయస్సు 41 కాగా, ఆమె ఎప్పుడు పెళ్లి చేసుకుంటుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొదటి సినిమాలో త్రిష ఎలాంటి ఫిజిక్‌తో కనిపించిందో ఇప్పటికీ దాన్నే మెయిన్‌టెయిన్ చేస్తుంది.

# ఆ కొద్ది మందిలో నేనున్నా.. అది నా అదృష్టం



కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ ఢిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన 'వాట్ ఇండియా థింక్స్ టుడే' కార్యక్రమంలో గెస్ట్ గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్ గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్ లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా "కింగ్ డమ్" విశేషాలు ఈ కార్యక్రమంలో తెలిపారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభిమానం పొందడం మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమించే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్ గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధించిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్ ను ఇష్టపడుతున్నాం. అలాంటప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమానించడంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మన దగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుంటున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి గారు బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా "కింగ్ డమ్" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్ కపూర్ తమ వాయిస్ లతో మా టీజర్ ను మరింత ఎఫెక్టివ్ గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. ప్రేక్షకులకు సరికొత్త కథలు చెప్పాలి, టాలీవుడ్ సక్సెస్ లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా. అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613